ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 23-9-2025 సంపుటి : 1 సంచిక :100 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీ కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు.

ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు.



తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీ కి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. మిగతా 2లో

## క్షిపణులు, డ్రోన్లతోచెలరేగిన రష్యా

ఉక్రెయిన్ వ్యాప్తంగా దాడులు.. ముగ్గురు మృతి

రష్యా మరోసారి ఉక్రెయిన్ వ్యాప్తంగా భారీ దాడులకు తెరతీసింది.

పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడటంతో ముగ్గురు చనిపోగా డజన్లకొద్దీ జనం గాయపడ్డారు.



కీవ్: రష్యా మరోసారి ఉక్రెయిన్ వ్యాప్తంగా భారీ దాడులకు తెరతీసింది. పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడటంతో ముగ్గురు చనిపోగా డజన్లకొద్దీ జనం గాయపడ్డారు. రష్యా 579 డ్రోన్లు, 8 బాలిస్టిక్ మిస్సైళ్లు, 32 క్రూయిజ్ మిస్సైళ్లను ప్రయోగించగా 552 డ్రోన్లను, మిగతా 2లో

## దమ్ముంటే ఈ కేసును సీబీఐతో విచారణ జరిపించాలి



- తిరుమల పరకామణిలో చోరీ ఆరోపణలను ఖండించిన భూమన
- సీఐడీతో కాదు, సీబీఐతో దర్యాప్తు జరపాలని ప్రభుత్వానికి సవాల్
- రవి కుమార్‌కు ఏపీ, కర్ణాటక, తమిళనాడులో ఆస్తులున్నాయని వెల్లడి
- బినామీలకు ఆస్తులు రాసిస్తే సీబీఐతో విచారణకు సిద్ధమని స్పష్టీకరణ
- తిరుమలను కూటమి ప్రభుత్వం ఆటస్థలంగా మార్చేసిందని విమర్శ

తిరుమల పరకామణిలో చోరీ జరిగిందంటూ తనపై వస్తున్న ఆరోపణలపై టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ

# వెనుక వైసీపీ నేతలు

ఆర్టీటీ సేవలు ఆగవు... కేంద్రంతో మాట్లాడాం

దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు

ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు

ఆర్డీటీని కాపాడుకోవడం అందరి బాధ్యత

విదేశీ నిధుల లైసెన్సు పునరుద్ధరణ కాకపోవడంతో ఆర్డీటీకి కష్టాలు

ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ

కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని వెల్లడి

తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్

దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ

మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్


గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు.

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది.

జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు.

గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు.




గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా మిగతా 2లో

## '60 రోజుల పాటు

# గైర్హాజరైతే సభ్యత్వం రద్దే'

ఈ నిబంధన రాజ్యాంగంలోనే ఉంది

అసెంబ్లీ నియమాలూ చెబుతున్నాయ్

ఈ విషయాలు జగన్‌కు తెలియనివా?

కావాలంటే ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు

డిప్యూటీ స్పీకర్ రఘురామ వ్యాఖ్యలు

ప్రతిపక్ష హోదా చాక్లెట్లో.. బిస్కెట్లో కాదు మారాం చేస్తే ఇవ్వడానిక

సభను బహిష్కరిస్తే వేటే



ఎంపీగా, ప్రతిపక్ష నాయకుడిగా, సీఎంగా పని చేసిన జగన్‌కు నిబంధనలు తెలియవా అని కొందరు ప్రశ్నిస్తున్నారని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంలో కొంతమందైనా గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఎవరైనా లీవ్ ఆఫ్ ఆబ్సెన్స్ అడగకుండా మిగతా 2లో

## హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో ఏం సాధించారు



- హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది.
- దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు.
- ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. మిగతా 2లో

## బాబు వల్లే పోలవరం ధ్వంసం..

# ఫైల్ ఓపెన్ చేసిందెవరు?

అనుమతులు తెచ్చింది వైఎస్సార్.. చంద్రబాబు కాదు

పోలవరం ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు పచ్చి అబద్దాలు చెబుతున్నారని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి ప్రధాన కారకుడు చంద్రబాబు అని మండిపడ్డారు.




పోలవరం పై చంద్రబాబు పచ్చి అబద్దాలు ప్రచారం చెబుతున్నారని మాజీ మంత్రి మిగతా 2లో

## దెబ్బతిన్న కొబ్బరి తోటలను

# రైతులతో కలిసి పరిశీలిస్తా

దసరా తర్వాత వస్తా.. స్వయంగా పరిశీలిస్తా

కోనసీమ ప్రాంతంలో సముద్రపు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు.

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ సమీప గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరడంతో వేల ఎకరాల్లో కొబ్బరి చెట్లు దెబ్బతిన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.




## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.
- పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐక్యతతో ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మిగతా 2లో

## జెన్ జెడ్ శక్తిని తక్కువ

# అంచనా వేయొద్దు

పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నాం"

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది.

1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవన్నారు

యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.

దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు.

ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మజీద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని మోదీ విజయం సాధించారని ఆరోపించారు.


దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోదీ గాలికొదిలేశారని విమర్శించారు.

చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని హితవుపలికారు.

ముంబైలో జరిగిన సదస్సులో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు.

యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. మిగతా 2లో




## తెలంగాణలో జెన్ జెడ్ వల్లే బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వచ్చాయి



- తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ఛానల్ స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.
- ఈ సందర్భంగా నేపాల్ జెన్ జెడ్ ఉద్యమం పై యాంకర్ ప్రశ్నించగా..భారత్ లో కూడా ఇలానే కంటిన్యూ ప్రభుత్వం ఉంటే.. జెన్ జెడ్ ఉద్యమం వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

# శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవాలి

బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు.అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేము. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. మాజీ ఎఫ్‌బీఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిఫ్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్లుగా ఉంది.ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టి ఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు. యూఎస్ అటార్నీ జనరల్‌గా ఆమె అద్భుతంగా పనిచేస్తోందన్నారు. కానీ, తన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు వర్జీనియాలోని లిండ్సే హాలిగాన్ వంటి ప్రాసిక్యూటర్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఆమెను యూఎస్ అటార్నీగా నామినేట్ చేస్తానని ప్రకటించారు. లిండ్సే అందరికీ సమాన న్యాయం చేస్తారని వ్యాఖ్యానించారు.

# క్షిపణులు, డ్రోన్లతోచెలరేగిన రష్యా

రెండు బాలిస్టిక్ క్షిపణులను, 29 క్రూయిజ్ మిస్సైళ్లను కూ ల్చివేసినట్లు ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. నిప్రోపెట్రోవిస్క్ మైకోలైవ్, చెర్నిహివ్, జపొరిఝియా, పొల్టావా, కీవ్, ఒడెసా, సుమీ, ఖార్కివ్.. మొత్తం 9 ప్రాంతాల్లోని మౌలికవసతులు, నివాస ప్రాంతాలు, సంస్థలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. పౌరులను రెచ్చగొట్టి, మౌలిక వసతులను దెబ్బతీసేందుకే రష్యా ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దాడుల కారణంగా నీప్రోపెట్రోవిస్క్‌లో పలు బహుళ అంతస్తుల భవనాలు, నివాసాలు దెబ్బతిన్నాయని, కనీసం 30 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కీవ్ ప్రాంతంలోని బుచా, బొరిస్పిల్, ఒబుఖివ్‌లపై దాడులు జరిగాయి. ఒక ఇల్లు, కొన్ని కార్లు దెబ్బతిన్నాయి. లివివ్ ప్రాంతంలో రెండు క్రూయిజ్ క్షిపణులను కూల్చివేశామని గవర్నర్ మాక్సిమ్ చెప్పారు. శత్రువు ప్రయోగించిన క్షిపణులను అడ్డుకోవడంలో ఎఫ్%-%16 యుద్ధ విమానాలు కీలకంగా మారాయన్నారు.

## దమ్ముంటే ఈ కేసును సీబీఐతో విచారణ జరిపించాలి

ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసిన ఆయన, ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ఈ కేసుపై సీబీఐతో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, "తిరుమల పరకామణిలో చోరీ జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఈ కేసును సీఐడీతో కాదు, సీబీఐతో విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తిరుమలను ఒక ఆటస్థలంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా రవికుమార్ అనే వ్యక్తి ప్రస్తావన తెచ్చిన భూమన, అతనికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఒకవేళ తమ బినామీలకు ఆస్తులు రాసిచ్చినట్లు నిరూపిస్తే, దానిపైనా సీబీఐ విచారణ జరపాలని ఆయన స్పష్టం చేశారు. పరకామణి విషయంలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, రాజకీయంగా కక్ష సాధించేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.

# గాజుల రామారంలో.. కబ్జా చేసిన వారిలో నేతలు, ఉన్నతాధికారులు

ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు.40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదలకు స్థలాలు విక్రయించారని పేర్కొన్నారు. 6 నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారన్నారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు.'‘పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించట్లేదు. వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగిస్తాం.

# హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో ఏం సాధించారు

న్యూఢిల్లీ: హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ఈవెంట్లు నిర్వహించడం ద్వారా ప్రధానమంత్రి ఏం సాధించారని ప్రశ్నించారు.'ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్‌ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటి?' అని ప్రశ్నించారు. భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా భావిస్తున్నట్టు కనిపించడం లేదని అన్నారు.'మోదీకి ట్రంప్ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం విదేశాంగ విధానం విజయం కాదు. హెచ్1బి వీసాలకు ఇచ్చిన ముగింపు భారతీయులను లక్ష్యంగా చేసుకున్నదే. ఇండియాతో సంబంధాలను ప్రమాదంలోకి అమెరికా నెట్టేసిందనడానికి, మనకు వ్యూహాత్మకంగా ఏమాత్రం విలువనివ్వడం లేదనడానికి నిదర్శనం.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐక్యతతో ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మను అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు.అందులో భాగంగానే ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేసి.. తెలంగాణ మహిళల పట్ల కేసీఆర్‌కు ఉన్న ఆదరాభిమానాలను చాటుకున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. కెసిఆర్ హయాంలో ప్రతీ ఏడాది ఆడపడుచులందరికీ బతుకమ్మ చీరలు అందించామన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. బతుకమ్మ చీరలు బంద్దైనాయన్నారు. గత ఏడాది చీరలు ఇస్తున్నామని ఆశపెట్టి మహిళల ఆశలు ఆవిరి చేశారన్నారు. ఈ ఏడాదైనా ఇస్తారో లేదో అని ఎదురు చూస్తున్నారని.. ఆడపడుచులకు ఇచ్చే చీరల్లో కూడా ఇంత నిర్లక్ష్యం సరికాదన్నారు. ఏదిఏమైనా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో జెన్ జెడ్ వల్లే బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వచ్చాయి

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ఛానల్ స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేపాల్ జెన్ జెడ్ ఉద్యమం పై యాంకర్ ప్రశ్నించగా..భారత్ లో కూడా ఇలానే కంటిన్యూ ప్రభుత్వం ఉంటే.. జెన్ జెడ్ ఉద్యమం వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అయితే అదే ఇంటర్వ్యూలో ఉన్న యువత కేసీఆర్ వ్యాఖ్యలను భిన్నంగా స్పందించి.. భారత్ లో జెన్ జెడ్ ఉద్యమం వచ్చే అవకాశం, అవసరం లేదని తేల్చి చెప్పారు. దీనికి సమాధానంగా కేటీఆర్.. భవిష్యత్తులో చూద్దామని అన్నాడు. కాగా ఈ ఇంటర్వ్యూ కి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియో పై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.ఈ క్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదిగా స్పందిస్తూ.. కేటీఆర్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా వేసిన పెద్ద అడుగు

దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కీలక మార్పులు అమల్లోకి వచ్చాయి. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో భాగంగా పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ మార్పుల ద్వారా దేశంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన సరికొత్త శకం ప్రారంభమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.కొత్త విధానం ప్రకారం, ప్రస్తుతం ఉన్న 5%, 12%, 18%, 28% శ్లాబుల స్థానంలో కేవలం 5%, 18% అనే రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. ఈ మార్పుల వల్ల నిత్యావసరాలు, ఆహార పదార్థాలు, ఆరోగ్య బీమా, విద్యుత్, సిమెంట్, కార్లు, ట్రక్కులు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి అనేక ఉత్పత్తులు చౌకగా లభించనున్నాయి. అత్యంత విలాసవంతమైన వస్తువులపై 40% పన్ను విధించనుండగా, పొగాకు ఉత్పత్తులు మాత్రం పాత 28% ప్లస్ సెస్ పరిధిలోనే కొనసాగుతాయి.ఈ సంస్కరణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "ఇది దేశంలో నమ్మకంపై ఆధారపడిన పన్నుల వ్యవస్థకు నాంది పలుకుతుంది. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికే పన్నులు విధిస్తారనే భావనను ఇది తొలగిస్తుంది. దేశాన్ని నడపడానికే పన్నులు వసూలు చేస్తారనే నమ్మకాన్ని 130 కోట్ల ప్రజల్లో కలిగిస్తుంది" అని వివరించారు. ఈ నిర్ణయంతో దేశంలో ఉత్పత్తి, వినియోగం రెండూ పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ సంస్కరణలను 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా వేసిన పెద్ద అడుగుగా అభివర్ణించారు. నవరాత్రుల మొదటి రోజున దేశంలో 'జీఎస్టీ పొదుపు పండుగ' ప్రారంభం కాబోతోందని ఆయన పేర్కొన్నారు.

# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు.ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు. రాయలసీమలో లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళనల నడుమ రాష్ట్ర ప్రభుత్వం కీలక భరోసా ఇచ్చింది. ఆ సంస్థ సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎదురైన తాత్కాలిక ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరిస్తామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు.ఈ విషయంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆర్డీటీ అంటే కేవలం ఒక స్వచ్ఛంద సంస్థ కాదు, అది లక్షలాది పేదల ఆశాకిరణం. తెలుగు ప్రజలతో విడదీయరాని బంధం ఉన్న ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది," అని అన్నారు. విదేశీ నిధుల కోసం అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల పునరుద్ధరణ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు ఆయన తెలిపారు. "ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకారం అందిస్తాం" అని లోకేశ్ పేర్కొన్నారు.స్పెయిన్ దేశానికి చెందిన విన్సెంట్ ఫెర్రర్ అనే క్రైస్తవ మిషనరీ దశాబ్దాల క్రితం కరవుపీడిత అనంతపురం జిల్లాలో ఆర్డీటీని స్థాపించారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి వంటి ఎన్నో రంగాల్లో ఈ సంస్థ రాయలసీమ రూపురేఖలను మార్చడంలో కీలక పాత్ర పోషించింది. ఆయన మరణానంతరం, ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు.అయితే, విదేశాల నుంచి విరాళాలు స్వీకరించేందుకు అత్యంత ముఖ్యమైన ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) అనుమతులను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించకపోవడంతో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నిధుల ప్రవాహం ఆగిపోతే, ఆర్డీటీ అందిస్తున్న సేవలకు తీవ్ర ఆటంకం కలిగే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, పార్టీలకు అతీతంగా పలువురు నేతలు, ప్రజలు ఆర్డీటీకి మద్దతుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.కేజీబీవీలో సీటు లభించకపోవడంతో పత్తి చేలలో కూలీ పనులకు వెళుతున్న జెస్సీ దుస్థితి తనను కదిలించి వేసిందని ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఓ వార్తా పత్రికలో వచ్చిన జెస్సీ కథనంపై ఆయన స్పందించారు. కేజీబీవీ అధికారులతో ఇప్పటికే మాట్లాడానని, జెస్సీకి సీటు ఇప్పిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు మంత్రి అభినందనలు తెలిపారు.

# జెన్ జెడ్ శక్తిని తక్కువ అంచనా వేయొద్దు

దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శి ంచారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మజీద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోదీ గాలికొదిలేశారని విమర్శించారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని హితవుపలికారు. ముంబైలో జరిగిన సదస్సులో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రస్తుత తరం యువత (జెన్-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని కేటీఆర్ సూచించారు. సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు. జెన్-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. ఇదే జెన్-జీ పవర్ అన్నారు.సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కేటీఆర్ సూచించారు. "రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు?" అని కేటీఆర్ యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవన్నారు. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నాం" అన్నారు.అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని కేటీఆర్ గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కేటీఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉంది. కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని కేటీఆర్ నిలదీశారు.సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు అమెరికన్ కంపెనీలకు సీఈవోలు అయితే మనం సంతోషిస్తాం కానీ, మన దేశం నుంచి ఒక్క ప్రపంచ స్థాయి ఆవిష్కరణ కూడా రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు కేటీఆర్. మనకు వెంచర్ క్యాపిటల్ కాదు, అడ్వెంచర్ క్యాపిటల్ కావాలన్నారు.

# బాబు వల్లే పోలవరం ధ్వంసం.. ఫైల్ ఓపెన్ చేసిందెవరు?

బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.పోలవరం ఆలస్యానికి వైసీపీనే కారణమంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి కారణం చంద్రబాబునేనని కౌంటర్ ఇచ్చారు. కాఫర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ ఎలా కట్టారని ప్రశ్నించారు. కుప్పానికి నీళ్లిచ్చానంటూ చంద్రబాబు వచ్చి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. పోలవరానికి శంకుస్థాపన చేసి అన్ని అనుమతులు తీసుకొచ్చింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని బుగ్గన తెలిపారు.పోలవరం ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు వచ్చి అబద్దాలు చెబుతున్నారని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి ప్రధాన కారకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు వచ్చి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ధ్వంసం చేశారని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ..'పోలవరంపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే. కాఫర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ ఎలా కట్టారు?. కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు వచ్చి అబద్ధాలు చెబుతున్నారు. పోలవరానికి శంకుస్థాపన చేసి, అన్ని అనుమతులు తీసుకువచ్చింది వైఎస్సార్. కుడి కాల్వకు భూసేకరణ 10628 ఎకరాలు 2004 నుంచి 2014 మధ్య జరిగింది. ఎడమ కాలువకు 10343 ఎకరాల భూ సేకరణ కూడా ఇదే సమయంలో జరిగింది. పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ధ్వంసం చేశారు.పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ కేంద్రం బాధ్యత. పోలవరం ప్రాజెక్ట్‌ను చేతుల్లోకి తీసుకుని చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారు. సెప్టెంబర్ 8, 2016లో అరుణ్ జైట్లీతో చంద్రబాబు ఒప్పందం కారణంగా చాలా నష్టపోయాం. రూ.50వేల కోట్ల ప్రాజెక్ట్‌ను చంద్రబాబు రూ.20వేల కోట్లకు ఒప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక కేంద్రానికి చెప్పి రూ.48వేల కోట్లకు ఒప్పించాం. పోలవరంపై చంద్రబాబు తప్పుడు విధానాలు వల్ల చాలా నష్టం జరిగింది. పోలవరం కోసం వైఎస్ జగన్ అనేక సార్లు ఢిల్లీకి వెళ్లారు. మూసేసిన పోలవరం ఫైల్‌ను వైఎస్ జగన్ ఓపెన్ చేయించారు.పోలవరంపై కనీసం అడిగే పరిస్థితుల్లో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం లేదు. మేం సాధించిన డబ్బులే పోలవరం ప్రాజెక్ట్‌పై కూటమి ప్రభుత్వానికి ఇస్తున్నారు. పోలవరం డబ్బులు అక్టోబర్ 2024లో వస్తే జనవరి 2025లో ఖర్చు చేస్తారు. జలయజ్ఞంలో భాగంగా వైఎస్సార్ 83 ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. వైఎస్సార్ చనిపోయే నాటికి 43 ప్రాజెక్ట్‌లు పూర్తి అయ్యాయి. ఆయన హయాంలో 32 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చారు. హంద్రీ-నీవాపై చంద్రబాబు చాలా దారుణంగా అబద్ధాలు చెబుతున్నారు. హంద్రీ-నీవాపై సింహభాగం పనులు వైఎస్సార్ పూర్తి చేశారు. జల యజ్ఞంలో మిగిలిన పనులను వైఎస్ జగన్ పరుగులు పెట్టించారు' అని తెలిపారు. సికింద్రాబాద్ పరిధి రాంగోపాల్‌పేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. వర్షాలతో ప్రజలు గల్లంతైన పరిస్థితి ఏర్పడటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. సీఎం వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందన్నారు. బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడికతీత పనులు చేపట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అంశంపై హరీశ్‌రావు స్పందించారు. బహిరంగంగా కాంగ్రెస్ కండువా మార్చుకుని పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పంచాయతీలకు నిధులు లేక గ్రామాల్లో పాలన కుంటుపడిందని విమర్శించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం సర్కారుకు లేదని మాజీ మంత్రి, విమర్శించారు.

# దెబ్బతిన్న కొబ్బరి తోటలను రైతులతో కలిసి పరిశీలిస్తా

కోనసీమ ప్రాంతంలో సముద్రపు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు.శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ సమీప గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరడంతో వేల ఎకరాల్లో కొబ్బరి చెట్లు దెబ్బతిన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. సముద్రపు పోటు సమయంలో ఉప్పు నీరు వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం డ్రెయిన్‌లోకి చేరి అక్కడి నుంచి కొబ్బరి తోటల్లోకి వస్తోందని, ఫలితంగా చెట్లు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం.. ఇలా 13 గ్రామాల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అందుకే ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నట్లు పవన్ వెల్లడించారు. దసరా తరవాత రైతులతో కలిసి తోటలు పరిశీలిస్తామన్నారు. వివిధ శాఖల అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కార మార్గాలు ఆలోచిస్తామని చెప్పారు.సముద్రపు నీరు చేరి కోనసీమలో కొబ్బరి తోటలకు భారీ నష్టం జరిగింది. వేల ఎకరాల్లో కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయి. కొబ్బరి రైతులు లబోదిబోమంటున్నారు.వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం డ్రెయిల్‌లోకి ఉప్పు నీరు చేరి అక్కడి నుంచి కొబ్బరి తోటల్లోకి రావడంతో కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని, మొత్తం 13 గ్రామాల్లో భారీగా నష్టం జరుగుతోందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.ఈ సమాచారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి చేరింది. దీంతోఆయన స్పందించారు. కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. స్వయంగా తానే వచ్చి ఆ ప్రాంతాలను సందర్శిస్తానని తెలిపారు. దసరా తర్వాత రైతులతో కలిసి కొబ్బరి తోటలను పరిశీలిస్తానని చెప్పారు. అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చిస్తానన్నారు. అనంతరం పరిష్కార మార్గాలను ఆలోచిస్తామని డిప్యూటీ సీఎం పవక్ కల్యాణ్ హామీ ఇచ్చారు.ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాంపై వాదనలు వినిపిస్తామని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో పర్యటించిన ఆయన..పాలకవీడు మండలం జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బీఆర్ఎస్ పాలనలో కూలిపోయే కాళేశ్వం కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుగుతోందని, విచారణ తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని చెప్పారు. కాగా కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఇదే జరిగితే తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాసినట్టేనని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఆయన పర్యటించారు.పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు దిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తామన్నారు.

# '60 రోజుల పాటు గైర్హాజరైతే సభ్యత్వం రద్దే'

60 రోజులపాటు సమావేశాలకు హాజరుకాకపోతే శాసనసభ లేదా పార్లమెంటు సభ్యత్వాలకు అనర్హులని రాజ్యాంగం 190(4)లో స్పష్టంగా ఉందని తెలిపారు. ఇదే విషయం 187(2) రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కాండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఏపీ అసెంబ్లీలో కూడా పేర్కొన్నారని రఘురామ వెల్లడించారు. ప్రశ్నోత్తరాల సమయంలో వైకాపా సభ్యులకు 2 ప్రశ్నలు అడిగే అవకాశం వస్తున్నా, వారెవరూ సభలో ఉండటం లేదని గుర్తుచేశారు."గతంలో ఎంపీగా, విపక్ష నాయకుడిగా, సీఎంగా పని చేసిన జగన్‌కు శాసన సభ నిబంధనలు తెలియవా?." అని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రశ్నించారు. పశ్చిమగోదావరి జిల్లా పెద అమిరంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సభ్యుడు ఎవరైనా సభాపతి అనుమతి తీసుకోకుండా వరుసగా 60 రోజులపాటు సమావేశాలకు హాజరుకాకపోతే ఆ సభ్యుడు అనర్హులవుతారని తెలిపారు. ఈ విషయం రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4)లో చాలా స్పష్టంగా ఉందన్నారు. అదేవిధంగా అసెంబ్లీ నిబంధనావళిలోని క్లాజ్ 187(2)లో కూడా స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. అసెంబ్లీ రూల్స్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, కావాలంటే చూసుకోవచ్చని సూచించారు. వైసీపీ అధ్యక్షుడు, సలహాదారులు, ఎమ్మెల్యేలు ఆ నిబంధనలను పరిశీలిస్తే.. ఎవరు ఎవరిని తప్పుదోవ పట్టిస్తున్నారనేది అర్థం అవుతుందన్నారు. "సభలో ప్రతిపక్ష సభ్యులకు ఎంత సమయం ఇవ్వాలి.. అనేది ఆయా పార్టీల బలాబలాలను బట్టి ఉంటుంది. సభ జరిగినన్నాళ్లు ప్రతిరోజు ప్రశ్నోత్తరాల సమయంలో రెండు ప్రశ్నలు వైసీపీ సభ్యులకు వస్తున్నాయి. కానీ, వాళ్లు ఎవరూ సభలో ఉండటం లేదు. సభ్యత, సంస్కారంతో మాట్లాడితే.. సభలో కాస్త ఎక్కువ సమయం ఇచ్చే అవకాశాలు ఉంటాయి." అని తెలిపారు.

వైసీపీ ఎమ్మెల్యేలకు ఆ భాగ్యం పోయింది

"వైసీపీ అధినేత జగన్ అడుగుతున్న ప్రతిపక్ష హోదా అనేది చాక్లెట్టో.. బిస్కెట్టో కాదు. చిన్నపిల్లాడిలా మారాం చేయగానే ఇవ్వడానికి. అది ప్రజలు ఇవ్వాలి." అని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. ఆదివారం ఒంగోలుకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడారు. 'రాజకీయాల్లో ఎమ్మెల్యే హోదా గొప్ప వరం. అసెంబ్లీలో ఒక్కసారి అయినా అధ్యక్షా అని మాట్లాడాలని ఉంటుంది. జగన్ పుణ్యమా అని వైసీపీ ఎమ్మెల్యేలకు ఆ భాగ్యం లేకుండా పోయింది. అసెంబ్లీకి రాకుండా బయట ఉండి విమర్శలు చేస్తే ఎలా." అని ఆమె ప్రశ్నించారు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఒక్కరే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని, టీడీపీ ఎమ్మెల్యేలంతా సభలో నిలబడి పోరాడారని అనిత గుర్తు చేశారు. జగన్ ప్రస్తుతం పులివెందులకు ఎమ్మెల్యే మాత్రమేనన్నారు. ఆ హోదాలోనే ఆయన అసెంబ్లీలో మాట్లాడాలన్నారు.

విధ్వంస పాలకులు మళ్లీ రాకూడదు

విధ్వంస పాలకులు 30 ఏళ్లపాటు అధికారంలోకి రాకూడదని అనిత అన్నారు. అలాంటి వారు మళ్లీ వస్తే అభివృద్ధిలో రాష్ట్రం వెనుకబడిపోతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మర్లపాడులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామితో కలిసి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్, దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు, దివంగత నేత పరిటాల రవి విగ్రహాలను ఆదివారం ఆమె ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వంలో కేసు నమోదు కాని టీడీపీ నాయకుడు, కార్యకర్త లేరని ఆమె తెలిపారు. అలాంటి చీకటి రోజులు మళ్లీ వద్దని, విధ్వంస పాలకులు అధికారంలోకి రాకూడదని అన్నారు.

ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి..!

ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన జగన్ అసెంబ్లీని బహిష్కరిస్తాననడం ముమ్మాటికీ అనర్హత పరిధిలోకే వస్తుందని టీడీపీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. అనర్హత వేటు నిబంధన ఏమిటంటూ జగన్ అడగటం హాస్యాస్పదమన్నారు.

# తిరుమల పరకామణి వివాదంపై సీబీఐ విచారణ చేయాలి

**– తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి, గాయత్రివార్తలు: (రిపోర్టర్ – రంజిత్ )**

తిరుమల పరకామణి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసం దెబ్బతింటోందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా పరకామణిలో దొంగతనం, దుర్వినియోగం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తోందని తన లేఖలో పేర్కొన్నారు. తిరుమల పరకామణి కేవలం నిధుల సమాహారం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆధ్యాత్మిక


MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.

Lr. No.374/2025/LB/MP/TPTY/Dated: 22-09-2025

To
Shri Amit Shah Ji,
Hon'ble Union Minister for Home Affairs,
Government of India,
New Delhi.

Subject: Request for CBI Enquiry into the Tirumala Parakamani Controversy to Safeguard the Faith of 1.2 Billion Hindus – Regards.,

Respected Sir,

Lr. No.375/2025/LB/MP/TPTY/Dated: 22-09-2025

To
Justice Shri Bhushan Ramkrishna Gavai Ji,
Hon'ble the Chief Justice of India,
Supreme Court of India,
New Delhi.

Subject: Request for Constitution of a Judicial Commission Headed by a Sitting Judge of the Supreme Court to Inquire into the Tirumala Parakamani Controversy – Regards.,

Respected Sir,

Thanking You,
Warm Regards,
(Maddila Gurumoorthy)

విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఇలాంటి పవిత్రమైన స్థలాన్ని రాజకీయాల కోసం వాడుకోవడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తుందని, వారి నమ్మకం సడలిపోయేలా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మత సామరస్యాన్ని, మతపరమైన సంస్థల పవిత్రతను కాపాడాలని స్పష్టం చేస్తోందని గుర్తు చేసిన ఎంపీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి మతాన్ని వాడుకోవడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిజానిజాలను వెలుగులోకి తేవడానికి, భక్తుల విశ్వాసాన్ని కాపాడడం కేవలం సీబీఐ విచారణ ద్వారానే సాధ్యమని ఎంపీ గురుమూర్తి తెలిపారు. స్వతంత్ర సీబీఐ దర్యాప్తు ద్వారా తప్పుడు ఆరోపణలకు తెరపడుతుందని, తిరుమల పవిత్రత కాపాడబడుతుందని, కోట్లాది భక్తుల విశ్వాసం బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ఆలయం ఎప్పటికీ రాజకీయాల నుండి దూరంగా ఉండాలని, కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు.

# రైతుల కష్టాలను గుర్తించి తగిన న్యాయం చేయాలి

**– రైతుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**




**కావలి : గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**

రైతుల కష్టాలను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తన గళాన్ని సోమవారం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి నవమాసాలు మోసి జన్మనిస్తే, రైతులు ఆరుకాలం శ్రమించి పంట పండించి అన్నం అందిస్తున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కురిసిన సమృద్ధి వర్షాల కారణంగా అన్ని జలాశయాలు నిండిపోయి రైతాంగం ఉత్సాహంగా పంటలు వేసిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఖరీఫ్ సీజన్‌లో దాదాపు లక్ష 80 వేల ఎకరాల్లో పంటలు సాగు జరిగాయని తెలిపారు. గత రబీ సీజన్‌లో లక్ష క్వింటాళ్ల వరి సివిల్ సప్లైస్ శాఖ ద్వారా సిఎంఆర్ కింద ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. అయితే ఈ ఖరీఫ్‌లో పండిన ధాన్యం విషయంలో ఒక్క క్వింటా కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రైతులు దళారులపై ఆధారపడాల్సి వచ్చిందని, ప్రతి క్వింటాకు రూ.583 నష్టం వాటిల్లుతోందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం ఒక్కో పుట్టి ధర రూ.19,725 ఉండగా, రైతులు మార్కెట్‌లో రూ.14,000కే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఇక అకాల వర్షాల కారణంగా చాలా వరి పంటలు నేలకూలిపోవడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లిందని, దళార్లు దీనిని ఆసరాగా చేసుకుని రేట్లు మరింత తగ్గిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సివిల్ సప్లైస్ శాఖ వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీసం కొన్ని క్వింటాలైనా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేస్తే దళార్ల ఆధిపత్యం తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రైతాంగం పక్షాన నిలబడే ప్రభుత్వంగా తగిన చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకునే విధంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే సభలో కోరారు.

# శ్రేష్ఠ నాన్-లోకల్ సమస్యపై వినతిపత్రం సమర్పణ

**గాయత్రి వార్తలు, అమరావతి: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**

శ్రేష్ట పథకం కింద ఇతర రాష్ట్రాలలో 9వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్‌లో ఎంసెట్, నీట్, ఇతర ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షలలో లోకల్ విద్యార్థులుగా పరిగణించాలని కోరుతూ అరుంధతి ఫౌండేషన్ మరియు ఏపీ మరియు తెలంగాణ శ్రేష్ట విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరఫున ఎమ్మెల్సీలు శ్రీకాంత్, బిటి నాయుడుకి, బుచ్చిబాబుకి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాద శ్రీనివాసులునాయుడికి మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అయిన కోన శశిధర్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఉన్నతాదికారులు రేపు జరగనున్న



ప్రిన్సిపల్ సెక్రటరీల సమావేశంలో శ్రేష్ట నాన్-లోకల్ సమస్యను ప్రత్యేకంగా నోట్ పాయింట్‌గా చేర్చుతామని, తగిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సంఘ ప్రతినిధులు, విద్యార్థులు చేసిన ప్రధాన అభ్యర్థన ఏమిటంటే శ్రేష్ట పథకం కింద ఇతర రాష్ట్రాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యలో ప్రవేశం కోసం రాగానే, నాన్-లోకల్ వర్గంలో కాకుండా లోకల్ విద్యార్థులుగా పరిగణించాలి. అలా చేయడం ద్వారా ఈ విద్యార్థులు ఎంసెట్, నీట్, ఐఐటీ వంటి పరీక్షల్లో రిజర్వేషన్, సీటు కేటాయింపులో అన్యాయం ఎదుర్కోకుండా ఉంటుంది. ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో బద్దేటి కిరణ్ కుమార్, బి. నరసింహరాజు, శ్రీ రాజు, ఎం. కృష్ణ, ఏ. నాగభూషణం, ఎన్. రవికుమార్, వై. చిరంజీవి, శ్రీ వెంకట్, మాదాసి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ సమస్య పరిష్కారం అయితే శ్రేష్ట పథకంలో లబ్ధి పొందుతున్న విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు మరింత సులభతరం అవుతాయి అని అభిప్రాయపడ్డారు.

# వైసీపీ ఒక విషపు వృక్షం- కార్మికశాఖమంత్రి సుభాష్ ఎద్దేవా

**– విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖ**

**– మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు.**

**గాయత్రి వార్తలు, అమరావతి సెప్టెంబర్ 9: –**

రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.

మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా పని చేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటలతీరుతో అర్థమవుతోందన్నారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తి కనీసఅవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టం చేశారు. ఫొటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోలు పిచ్చి లేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు, బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు శాసనసభ్యులతో సమావేశం కూడ నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని సుభాష్ తెలియజేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం ఇది పూర్తిగా అవాస్తవమన్నారు. కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారనికానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7



లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుందని సుభాష్ చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.

# ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ మినహాయింపు ఎల్ఐసి ఏజెంట్ల సంబరాలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**

దేశవ్యాప్తంగా ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీని శూన్య శాతంగా నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఎల్ఐసి ఏజెంట్లు హర్షంగా స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్లు ప్రత్యేకంగా సంబరాలు నిర్వహించారు. డివిజనల్ ప్రెసిడెంట్ వివి సుబ్బారావు, డివిజనల్ సెక్రటరీ జి. సతీష్ బాబు మాట్లాడుతూ, "జీఎస్టీ మినహాయింపు నిర్ణయం పాలసీదారులకు మేలు చేస్తుంది. ఇన్సూరెన్స్ రంగానికి ఇది ఒక పెద్ద ఊతం అవుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, వై. బాబురావు, ఈశ్వర్, మనీ, అమృత, లక్ష్మి తదితరులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఏజెంట్లు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# నరేంద్ర మోదీ పేరు మీద మృత్యుంజయ హోమం






**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**

మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నై రోడ్డు నందు శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో మహిళా మోర్చా నాయకురాలు ప్రజ్ఞశ్రీ మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరు మీద నిర్వహించిన మహా మృతుంజయ హోమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగనది. తదనంతరం మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పోలీసులకు రైన్ కోట్స్ పంపిణీ



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**( రిపోర్టర్ – మద్దిమడుగు మునిరత్నం )**

శ్రీకాళహస్తిలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ (%జుూా%) వారి ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం పట్టణం లోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి వర్షాకాలంలో ట్రాఫిక్ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన రైన్ కోట్స్ (జర్కిన్లు) మరియు 30 లాఠీలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో వర్షం, ఎండ, పండుగలు, విపత్తులు ఏవైనా సరే ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలు అందిస్తున్నారని, కావున వారి అంకితభావం అభినందనీయమైనది" అని కొనియాడారు. పోలీస్ సిబ్బందికి సహాయం చేయడం కోసం ఎప్పుడూ ముందుండే మా స్వచ్ఛంద సేవా సంస్థ గతంలో కూడా ట్రాఫిక్ సిబ్బందికి హెల్మెట్లు, రేడియం జాకెట్లు, లైటింగ్ బాటెన్స్ వంటి సామగ్రిని అందించామని గుర్తు చేసుకున్నారు. అదేవిదంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ,వంటి సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి మాకు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమైనది. ఇలాంటి సహాయ సహకారాలు భవిష్యత్తులో మరింత బలాన్ని ఇస్తాయి" అని పేర్కొన్నారు.

# దుర్గమ్మకు ప్రత్యేక మంగళసూత్రాలతో అలంకారం



విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలు ఉన్నాయి. దసరా సహా ప్రత్యేక ఉత్సవాల్లో వీటిని అమ్మవారికి అలంకరిస్తారు. మూల విరాట్తో పాటు కల్యాణమూర్తులకు కూడా వీటితోనే అలంకరిస్తారు. సాధారణంగా బ్యాంకు లాకరులో భద్రపరిచే ఈ మంగళసూత్రాలను ఉత్సవాల్లో మాత్రమే బయటకు తీస్తారు. దసరా సందర్భంగా దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో దర్శనమివ్వగా, ఒక్కో అలంకారానికి అనుగుణంగా ప్రత్యేక ఆభరణాలు, మంగళసూత్రాలు ధరిస్తారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు...



మంగళగిరి పట్టణ పరిసర ప్రాంతాలలో దేవాలయాలు, భక్తులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద సోమవారం శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లకు కలశ స్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు, అమ్మవారి మండపాలు మహిళా భక్తులతో కళకళలాడాయి. స్థానిక ఆత్మకూరు రోడ్డులోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ వద్ద అమ్మవారి భక్త బృందం ఏర్పాటు చేసిన దుర్గ భవాని మండపం వద్ద అమ్మవారిని విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి మాదిరిగా అలంకరించడం అమ్మవారు పలువురు భక్తులను ఆకట్టుకుంటుంది. తొలి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు. దేవి శరన్నవరాత్రులలో రోజుకో అలంకారంగా అమ్మవారిని అలంకరించడం తోపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందని భక్త బృందం తెలిపారు.

– బాపనపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్.

# ఈరోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్...












కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా... నిర్వహించబడుతుంది దీనిలో భాగంగా ఈరోజు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో ఎంఎస్ బేక్ స్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రప్రదేశ్ జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు గారు... నియోజకవర్గం పరిశీలకులు దేవతోటి నాగరాజు గారు... విజయవాడ... మున్సిపల్ శాఖ కమిషనర్ జ్ఞాన చంద్ర ఐఏఎస్ గారు... సీసీఎల్... అడిషనల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మి గారు.... వివిధ ప్రభుత్వ ఉద్యోగస్తులు... మరియు స్కూలు విద్యార్థిని..... విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... సమాజంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ నిరోధించాలని... ప్రతిజ్ఞ చేశారు... వీరితోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొన్నారు ??

# ఈ రోజు నుంచి సామాన్యులకి పండగే.. పాలు నుండి టీవీ, కారు వరకు ఈ 400 వస్తువుల ధరలు కేంద్ర ప్రభుత్వం తగ్గింపు..



సామాన్య ప్రజలకి ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం రేట్లను తగ్గించింది. అలాగే తగ్గించిన రేట్లను సెప్టెంబర్ 22 నుండి అమలు చేయాలని నిర్ణయించగా....ఈ నిర్ణయంతో వంటగది నుండి మీ కారు, టీవీ-ఫ్రిడ్జ్, హోమ్ అప్లియన్సెస్, పాలు-నెయ్యి-వెన్న, జున్ను, బట్టలు-బూట్లు వరకు ప్రతిదాని ధర మారుతుంది. GST రేట్ల తగ్గింపు ప్రయోజనాలను అందించడానికి ఇప్పటికే మదర్ డైరీ, అమూల్, వంటి కొన్ని కంపెనీలు ఉత్పత్తుల ధరలను తగ్గించాయి.

సెప్టెంబర్ 22 నుండి : కొత్త GST రేట్లు సెప్టెంబర్ 22 నుండి వర్తిస్తాయి. సెప్టెంబర్ 22 నుండి, కేవలం రెండు శ్లాబ్‌లలో 5% లేదా 18% మాత్రమే ఉంటుంది. పనీర్, నెయ్యి, సబ్బు-షాంపూ వంటి సాధారణ నిత్య వస్తువులతో పాటు కారు 0% లేదా 5% శ్లాబ్‌లో ఉంచింది. రేట్లను మార్చడం ద్వారా పిండి, బియ్యం, పప్పులు, పాలు, నెయ్యి, వెన్న వంటివి కూడా చౌకగా మారతాయి. మొత్తంగా సెప్టెంబర్ 22 నుండి దాదాపు 375 వస్తువుల ధరలు తగ్గుతాయి.

**GST తగ్గింపుతో చౌకగా లభించే వస్తువుల లిస్ట్ ఇదే:**

పాశ్చురైజెడ్ పాలు, వెన్న, నెయ్యి, వెన్న నూనె, పాల స్ప్రెడ్‌లు, పనీర్ (చీజ్), పనీర్, రోటీ, చపాతీ, పాపడ్, పాస్తా, నూడుల్స్, కౌస్కాస్, పేస్ట్రీలు, కేకులు, బిస్కెట్లు, కార్న్ ఫ్లెక్స్, స్టీల్ గిన్నెలు, నమ్కీన్, భుజియా, మీక్షర్ (ప్యాకేజ్ చేసినవి), సాస్‌లు, మసాలాలు, మసాలా పొడి, టీ, కాఫీ పౌడర్, షికోరి కాఫీ గింజలు, జామ్, జెల్లీ, మార్మాలాడే, కొబ్బరి నీళ్లు (ప్యాక్ చేసినవి), కండెన్సడ్ పాలు, టూత్ బ్రష్, డెంటల్-ప్లేట్ బ్రష్, టూత్‌పేస్ట్, పళ్ళ పొడి, టాయిలెట్ సబ్బు, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్, షేవింగ్ లోషన్, ఆఫ్టర్ షేవ్, నేప్కిన్లు, పిజ్జా బ్రెడ్, పరాఠా, పరోటా బ్రెడ్, మట్టి గిన్నెలు, సిరామిక్ టేబుల్‌వేర్, కిచెన్‌వేర్, డ్రై ఫ్రూట్స్ ఖర్జూరాలు, అంజూర పండ్లు, పైనాపిల్, అవకాడో, మామిడి (ఎండినవి), సిట్రస్ పండ్లు (నారింజ, మాండరిన్లు, ద్రాక్షపండు, నిమ్మకాయలు) , ఇతర డ్రై ఫ్రూట్స్, గింజల మిశ్రమాలు (చింతపండు తప్ప), బ్రెజిల్ గింజలు, చక్కెర స్వీట్స్, చాక్లెట్, ఇతర బేకర్ల ఉత్పత్తులు, ఐస్ క్రీం, సూప్‌లు, రసం, టమోటా, పుట్టగొడుగుల నిల్వలు, వెనిగర్లో నానపెట్టిన కూరగాయలు, ఈస్ట్, బేకింగ్ పౌడర్, టెక్చరైజ్డ్ వెజిటబుల్ ప్రోటీన్, ఎక్స్‌ట్రూడెడ్ నమ్కీన్, కొబ్బరి వెన్న, కొబ్బరి నూనె,కొబ్బరి పొడి, మాల్ట్-బార్లీ, కూరగాయల రసాలు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, టెలివిజన్ సెట్లు (అన్ని సైజులు) , ఎయిర్ కండిషనర్, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ కుక్కర్, రైస్ కుక్కర్, హీటర్, గ్రైండర్, మిక్సర్, జ్యూసర్, కుట్టు మెషిన్, వాక్యూమ్ క్లీనర్, ఇస్త్రీ పెట్టె, హెయిర్ డ్రైయర్, హెయిర్ స్ట్రెయిట్నర్, ఎలక్ట్రిక్ షేవర్, రూ.2500లోపు ఉన్న చెప్పుల ధర, కార్పెట్, వెదురు, మెటల్ ఫర్నిచర్, చెక్క ఫర్నిచర్, ప్లాస్టిక్ మోల్డెడ్ ఫర్నిచర్, గ్లాస్ గాజులు, కొవ్వొత్తులు, గొడుగులు, హ్యాండ్‌క్రాఫ్ట్ హ్యాండ్‌బ్యాగులు, పౌచ్‌లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు, చేతితో తయారు చేసిన శాలువాలు, టోపీలు, పెన్సిళ్లు, క్రేయాన్లు, పాస్టెల్లు, సుద్ద, రబ్బరు బ్యాండ్లు, ట్రైసైకిళ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, బొమ్మలు, ప్లేయింగ్ కార్డ్స్, చెస్ బోర్డు, క్యారమ్ బోర్డు, ఎడ్యుకేషనల్ టాయ్స్, పేపర్‌బోర్డ్, వ్యక్తిగత ఉపయోగం కోసం అన్ని మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, రియాజెంట్లు, ఫీడింగ్ బాటిళ్లు, సర్జికల్ చేతి గ్లవుజులు, కాంటాక్ట్ లెన్సులు, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్, సిమెంట్, జనపనార, వరి పొట్టు, జిప్సం, సిసల్, బాగస్సే, పత్తి కాండాలు, సిరామిక్ బిల్డింగ్ బ్రిక్స్, బ్లాక్స్, టైల్స్, తబలా, మృదంగం, వీణ, సితార్, ఫ్లూట్, షెహనాయ్, ఢోలక్, సైకిల్, డిష్ వాషర్, బైక్స్ (350 వరకు), స్కూటర్లు, మోపెడ్‌లు, ఆటో, ఈ-రిక్షా,కార్లు (చిన్న ఇంకా మధ్య), విద్యుత్ వాహనాలు, అంబులెన్స్, బస్సులు, ట్రక్కులు, టైర్లు, ట్రాక్టర్ విడి భాగాలు, అగ్గిపుల్లలు ఇంకా కొన్ని ఇతర ఉన్నాయి.

**దేని ధరలు పెరుగుతాయంటే :**

పాన్ మసాలా, అన్ని ఫ్లేవర్స్ లేదా స్వీట్ వాటర్, ఆల్కహాల్ లేని పానీయాలు, కార్బోనేటేడ్ పండ్ల పానీయాలు, కెఫిన్ ఉన్న పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, ముడి పొగాకు, పొగాకు ఉన్న ఉత్పత్తులు, సిగార్లు, సిగరెట్లు పొగాకు/నికోటిన్ ఉత్పత్తులు, బొగ్గు, బ్రికెట్లు, బొగ్గుతో తయారైన ఘన ఇంధనాలు, లిగ్నైట్, మెంథాల్ ఉత్పన్నాలు, బైక్స్ (350% పైన),లు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు ఇంకా పిస్టల్స్, ప్రైవేట్ జెట్‌లు, వ్యాపార విమానాలు, హెలికాప్టర్లు, షిప్స్ ఉన్నాయి......

# 24నెలల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేట్ లైబ్రరీ

**– కొత్త జిల్లాల ప్రాతిపదికన జిల్లా గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు**
**– 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటుచేస్తాం**
**– శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్**



అమరావతి: అమరావతిలో రూ.150కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేట్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో లైబ్రరీల అభివృద్ధి, సెస్సు బకాయిలకు సంబంధించి ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, గణబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని 24నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం. రాష్ట్రంలో లైబ్రరీలకు సంబంధించి మౌలిక వసతులతోపాటు మ్యాను స్క్రిప్ట్ కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి శోభా డెవలపర్స్ అనే సంస్థకు రూ.100 కోట్ల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దాతల సహకారాన్ని కూడా తీసుకుని గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. విశాఖపట్నంలో రూ.20కోట్లతో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. పిల్లల్లో పఠనాసక్తి పెంచే అంశాన్ని సీరియస్ గా తీసుకొని రాబోయే ఆరునెలల్లో మార్పులు తెచ్చేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నాం. గ్రంథాలయాల్లో కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ఇందుకోసం కార్టూనిస్టులతో కూడా చర్యలు జరిపాం. మంగళగిరి నియోజకవర్గంలో మోడల్ లైబ్రరీ నిర్మాణం చివరిదశలో ఉంది, ఈ లైబ్రరీని అక్టోబర్ నెలలో ప్రారంభిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీల నిర్మాణాలను చేపడతాం. ప్రస్తుతం 13 మాత్రమే జిల్లా గ్రంథాలయాలు ఉన్నాయి, కొత్త జిల్లాల ప్రాతిపాదికన 26జిల్లా గ్రంథాలయాలను ఏర్పాటుచేస్తాం. ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థికశాఖలో ఉంది. గ్రంథాలయ సెస్సు బకాయిలకు సంబంధించి 2022-23లో 40శాతం, 2023-24లో 45శాతం, ప్రస్తుతం సంవత్సరం 52శాతం మాత్రమే వసూలయ్యాయి. పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖల మంత్రులను సంప్రదించి బకాయిల వసూలుచేసేందుకు చర్యలు తీసుకుంటాం. గ్రంథాలయాల్లో కాంపిటీటివ్స్ ఎగ్జామ్స్ కు సంబంధించిన అన్నిరకాల పుస్తకాలను అందుబాటులోకి తెస్తాం. ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు డిజిటల్ లైబ్రరీలపై దృష్టి సారించాం. ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను వందరోజుల్లో ఆవిష్కరిస్తాం. సభ్యుల సూచనలతో దేశానికే మోడల్ గా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# 4జి,5జి మొబైల్ నెట్ వర్క్ లేని గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు ముందుకు రావాలి.

**– సెల్ టవర్లు ఏర్పాటుకు అన్ని అనుమతులు సకాలంలో మంజూరు చేస్తాము.**
**– జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి...**



ఏలూరు,సెప్టెంబరు 20: జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం లో శనివారం జియో, ఎయిర్ టెల్, బియస్ యన్ యల్ కంపెనీ ప్రతినిధులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 4జి, 5జి మొబైల్ నెట్ వర్క్ లేని గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు ముందుకు రావాలని అన్నారు. జియో కంపెనీ 4 సెల్ టవర్లుకు, ఎయిర్ టెల్ 4 సెల్ టవర్లుకు అనుమతులు మంజూరు చేసామని, త్వరలో ఏర్పాటుకు అని చర్యలు తీసుకోవాలన్నారు. బిఎస్ఎన్ఎల్ 43 టవర్లుకు 13 టవర్లుకు అనుమతులు మంజూరు చేసామని, మిగతా 30 టవర్లుకు జాయింటు ఇన్స్పెక్షన్ చేసుకుని ఏర్పాటుకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ 4జి,5జి మొబైల్ నెట్ వర్క్ లేని గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అందుకు అనుగుణంగా సెల్ టవర్లు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, వాట్సప్ గవర్నెన్స్, తదితర సేవలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారికి అందరికీ తెలిసేలా మొబైల్ నెట్ వర్క్ అన్ని గ్రామాలకు సేవలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా కలెక్టరేటు ల్యాండు సెక్షన్ సూపర్డెంటు జి.వి.శేషగిరి, బిఎస్ఎన్ఎల్ ఏజియం వి.హనుమారెడ్డి, యస్ డిఇ జె.మణిశంకర్, జియో ఏరియా మేనేజరు వి.శ్రీఖరు, ఎయిర్ టెల్ ప్రతినిధులు లైవ్ లో పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ,ఏలూరు నుండి జారీ చేయడమైనది.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము




ఈరోజు కుక్కునూరు మండలం లో కుక్కునూరు లో జరిగిన కార్యక్రమం లో జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ గారు అలానే టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు గారు కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమం గురించి ప్రస్తావించారు జనసేన పార్టీ నుంచి కుక్కునూరు సీతా రామయ్య,సాయి,జగదీష్ టీడీపీ పార్టీ నుంచి పిచ్చుక రాజు గారు, పిచ్చుక, హరిబాబుకోటగిరి సత్యనారాయణ గారు రమణ రాజు గారు, డాక్టర్ గారు కూటమి నాయకులు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు